# విజయ భారతి
తెలుగు దిన పత్రిక

CONTACT
KOMMU SREENIVAS KURUMA
9666023180
8096660656






రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు.. కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని.. వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
విజయ భారతి
తెలుగు దిన పత్రిక
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎలాంటి ఒత్తిడి లేని విలేకర వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గా వారిగా రిపోర్టర్లు కావలెను
9666023180,8096660656



VOLUME 01,ISSUE 218 ,EDITOR KUMAR KURUMA MONDAY 04-MARCH-2025 CIRCULATED: TELANGANA,ANDRA PRADESH,PAGES 12, RS 5/-

హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్, వరంగల్, కరీంనగర్,మంచిర్యాల, కొముురం భీమ్, పెద్దపల్లి గుంటూరు, విశాఖపట్నం , విజయవాడ, కర్నూల్, అనంతపూర్,





# బీఆర్ఎస్ నేతకు
## రూ. 10 లక్షల ఆర్థికసాయం చేసిన కేసీఆర్

**అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బారావు**
**సుబ్బారావును ఫామ్ హౌస్ కు ఆహ్వానించిన కేసీఆర్**
**పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ అధినేత**

బీఆర్ఎస్ నేత దోకుపర్తి సుబ్బారావుకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ అండగా నిలిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బారావును ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ కు కేసీఆర్ ఆహ్వానించారు. ఈ క్రమంలో తన భార్యతో కలిసి ఫామ్ హౌస్ కు సుబ్బారావు వెళ్లారు. ఈ సందర్భంగా సుబ్బారావు యోగ క్షేమాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వైద్య ఖర్చుల కోసం రూ. 10 లక్షల చెక్ ను సుబ్బారావుకు అందించారు. కేసీఆర్ సాయంపై సుబ్బారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం పట్టణంలో

# బీఎస్పీ అధినేత్రి మాయావతి సంచలన ప్రకటన

**బతికున్నంత కాలం రాజకీయ వారసుడిని ప్రకటించనన్న మాయావతి**
**కుటుంబం కంటే పార్టీయే ముఖ్యమని వెల్లడి**
**పార్టీ విధానాలకు హాని కలిగించేలా వ్యవహరిస్తే వెంటనే తొలగిస్తామని హెచ్చరికలుద**

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి సంచలన ప్రకటన చేశారు. తన మేనల్లుడు అకాశ్ ఆనంద్‌ను పార్టీకి సంబంధించిన అన్ని కీలక పదవుల నుంచి తప్పిస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడుగా ఉన్న అకాశ్ తండ్రి ఆనంద్ కుమార్‌తో పాటు రాజ్యసభ సభ్యుడు రామ్ జీ గౌతమ్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్తలుగా నియమించారు. లక్నోలో ఆదివారం జరిగిన పార్టీ ఆఫీస్ బేరర్ల సమావేశంలో మాయావతి కీలక ప్రకటనలు చేశారు. తాను బతికున్నంత వరకూ పార్టీలో తన రాజకీయ వారసుడంటూ ఎవరూ ఉండరని ఆమె స్పష్టం చేశారు. మార్చి 15న



నిర్వహించనున్న పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకలకు సంబంధించిన ప్రణాళికలను వివరించారు. కాన్షీరామ్ సిద్ధాంతాలను పార్టీ ఎప్పటికీ నిబద్ధతతో పాటిస్తుందని చెప్పిన మాయావతి.. తనకు పార్టీయే ముఖ్యమని, ఆ తర్వాతే కుటుంబమని పేర్కొన్నారు. పార్టీ విధానాలకు హాని కలిగించేలా తన పేరును ఎవరైనా దుర్వినియోగం చేస్తే వెంటనే తొలగిస్తామని ఆమె హెచ్చరించారు. బీఎస్పీని రెండు వర్గాలుగా చీల్చి బలహీన పరిచే ప్రయత్నం చేసిన ఆకాశ్ మామ అశోక్ సిద్ధార్థ్‌ను గత నెల పార్టీ నుంచి బహిష్కరించామని, ఇప్పుడు మేనల్లుడు ఆకాశ్‌ను సైతం పార్టీ బాధ్యతల నుంచి తప్పించినట్లు వివరించారు.



## ఇది మన బెంచ్ మార్క్...

### తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

తిరుపతిలో హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి
ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం
వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్... పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్

# ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు... చంద్రబాబు, జగన్ సీట్లు ఎక్కడంటే...!

**ట్రెజరీ బెంచ్ కు ముందు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు**
**ఆ తర్వాత చీఫ్ విప్, విప్ లకు సీట్లు**
**ప్రతిపక్ష బెంచ్ లో ముందు వరుసలో జగన్ సీటు**


ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు. సీట్ల కేటాయింపుకు సంబంధించి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు శాసనసభలో ప్రకటన చేశారు. ట్రెజరీ బెంచ్ కు ముందు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు కేటాయించారు. వీరి తర్వాత చీఫ్ విప్, విప్ లకు... ఆ తర్వాత సీనియారిటీ ప్రకారం ఎమ్మెల్యేలకు సీట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు 1వ నెంబర్ సీట్ ను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు 39వ నెంబర్ సీటును కేటాయించినట్లు డిప్యూటీ స్పీకర్ తెలిపారు. వైసీపీ శాసనసభాపక్ష నేత జగన్ కు ప్రతిపక్ష బెంచ్ లో ముందు వరుస సీట్ ను



# దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నాడన్న
## రేవంత్ రెడ్డి విమర్శలపై స్పందించిన హరీశ్ రావు

**ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఫిబ్రవరి 22న జరిగిందన్న హరీశ్ రావు**
**ఫిబ్రవరి 21న తాను దుబాయ్ వెళ్లానన్న హరీశ్ రావు**

ఎస్ఎల్‌బీసీ పనులు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభం కాలేదని నిరూపించాలని సవాల్ ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగిన రోజు తాను దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నానని కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు.ప్రమాదం జరిగిన రోజు హరీశ్ రావు దుబాయ్‌లో దావత్ చేసుకున్నారని, రెండు రోజుల తర్వాత తిరిగి వచ్చి రాజకీయం చేశాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు కదా, మీరేమంటారని టీవీ9 మీడియా ప్రతినిధి ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయానికి ఇది నిదర్శనమని హరీశ్ రావు బదులిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూతురు పెళ్లి వేడుకకు తాను దుబాయ్‌కి ఈ నెల 21న వెళ్లానని, ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఈ నెల 22వ తేదీ ఉదయం జరిగిందని, మధ్యాహ్నానికి




# గంగానది నీటిలో అధిక స్థాయిలో బ్యాక్టీరియా..
# స్నానానికి పనికిరాదని తేల్చిన కాలుష్య నియంత్రణ మండలి

**రాష్ట్రంలోని 34 ప్రాంతాల్లో బీహార్ కాలుష్య నియంత్రణ మండలి సర్వే**
**పట్టణాల నుంచి మురుగునీరు వచ్చి నదిలో కలుస్తోందన్న అధికారులు**
**ఈ కారణంగా నీటిలో పెద్ద మొత్తంలో బ్యాక్టీరియా చేరిందని వెల్లడి**
**చేపల పెంపకానికి, వ్యవసాయానికి తప్ప స్నానానికి ఈ నీరు సరిపడదన్న ఆర్థిక సర్వే**

పవిత్ర గంగానది నీరు స్నానానికి పనికి రాదని బీహార్ కాలుష్య నియంత్రణ మండలి (బీఎస్పీసీబీ) తేల్చింది. రాష్ట్రంలోని 34 ప్రాంతాల్లో రెండు వారాలపాటు నిర్వహించిన గంగానది నీటి నాణ్యత పరిశీలనలో ఈ విషయం వెల్లడైనట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2024-25 ఈ విషయాన్ని వెల్లడించింది.గంగానది, దాని ఉప నదుల ఒడ్డున ఉండే పట్టణాల నుంచి మురుగునీరు, ఇళ్ల నుంచి వచ్చి కలిసే నీరు కారణంగా నదిలో పెద్ద మొత్తంలో బ్యాక్టీరియా చేరిందని సర్వే వివరించింది. అలాగే, గంగ, దాని ఉప నదుల్లో పీహెచ్, డిజాల్వ్‌డ్ ఆక్సిజన్, బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీవోడీ) వంటివి పరిమిత స్థాయిలోనే ఉన్నాయని తేల్చింది. ఈ నీరు జల జీవరాశులు, చేపల పెంపకానికి, వ్యవసాయానికి సరిపోతుందని పేర్కొంది. ఈ సందర్భంగా బీఎస్పీసీబీ చైర్మన్ శుక్లా మాట్లాడుతూ.. కేంద్ర కాలుష్య మండలి ప్రమాణాల కంటే గంగానదిలో చాలా చోట్ల ఫీకల్ కోలిఫాం పరిమితికి మించి ఉందని తెలిపారు. కాబట్టి ఈ నీరు స్నానానికి పనికిరాదన్నారు. నదిలో కలిసే మురుగు నీటిని శుద్ధి చేసేందుకు ప్రయత్నిస్తామని వివరించారు





# ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్

**పిల్ దాఖలు చేసిన నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్**
**ప్రమాదం జరిగి పది రోజులవుతున్నా కార్మికుల ఆచూకీ లేదని వెల్లడి**
**ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి**

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్‌ను దాఖలు చేసింది. ప్రమాదం జరిగి పది రోజులవుతున్నప్పటికీ కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.తెలంగాణ ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్

# ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్

పిల్ దాఖలు చేసిన నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ ప్రమాదం జరిగి పది రోజులవుతున్నా కార్మికుల ఆచూకీ లేదని వెల్లడి ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్‌ను దాఖలు చేసింది. ప్రమాదం జరిగి పది రోజులవుతున్నప్పటికీ కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటున్నట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ఇరవై నాలుగు గంటలు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సహాయక చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందని కోర్టుకు తెలిపారు. అడ్వొకేట్ జనరల్ తెలిపిన వివరాలను నమోదు చేసిన హైకోర్టు పిల్‌పై విచారణను ముగించింది.

# బీఆర్ఎస్ నేతకు రూ. 10 లక్షల ఆర్థికసాయం చేసిన కేసీఆర్

అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బారావు సుబ్బారావును ఫామ్ హౌస్ కు ఆహ్వానించిన కేసీఆర్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ అధినేత బీఆర్ఎస్ నేత డోకుపర్తి సుబ్బారావుకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ అండగా నిలిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బారావును ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ కు కేసీఆర్ ఆహ్వానించారు. ఈ క్రమంలో తన భార్యతో కలిసి ఫామ్ హౌస్ కు సుబ్బారావు వెళ్లారు. ఈ సందర్భంగా సుబ్బారావు యోగ క్షేమాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వైద్య ఖర్చుల కోసం రూ. 10 లక్షల చెక్ ను సుబ్బారావుకు అందించారు. కేసీఆర్ సాయంపై సుబ్బారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కోసం సుబ్బారావు ఎంతో కృషి చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరించేవారు. గతంలో కేసీఆర్ ఏ1గా ఉన్న ఓ కేసులో సుబ్బారావు ఏ2గా ఉండటం గమనార్హం.

# గంగానది నీటిలో అధిక స్థాయిలో బ్యాక్టీరియా.. స్నానానికి పనికిరాదని తేల్చిన కాలుష్య నియంత్రణ మండలి

రాష్ట్రంలోని 34 ప్రాంతాల్లో బీహార్ కాలుష్య నియంత్రణ మండలి సర్వే పట్టణాల నుంచి మురుగునీరు వచ్చి నదిలో కలుస్తోందన్న అధికారులు ఈ కారణంగా నీటిలో పెద్ద మొత్తంలో బ్యాక్టీరియా చేరిందని వెల్లడి చేపల పెంపకానికి, వ్యవసాయానికి తప్ప స్నానానికి ఈ నీరు సరిపడదన్న ఆర్థిక సర్వే పవిత్ర గంగానది నీరు స్నానానికి పనికి రాదని బీహార్ కాలుష్య నియంత్రణ మండలి (బీఎస్‌పీసీబీ) తేల్చింది. రాష్ట్రంలోని 34 ప్రాంతాల్లో రెండు వారాలపాటు నిర్వహించిన గంగానది నీటి నాణ్యత పరిశీలనలో ఈ విషయం వెల్లడైనట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2024-25 ఈ విషయాన్ని వెల్లడించింది.గంగానది, దాని ఉప నదుల ఒడ్డున ఉండే పట్టణాల నుంచి మురుగునీరు, ఇళ్ల నుంచి వచ్చి కలిసే నీరు కారణంగా నదిలో పెద్ద మొత్తంలో బ్యాక్టీరియా చేరిందని సర్వే వివరించింది. అలాగే, గంగ, దాని ఉప నదుల్లో పీహెచ్, డిజాల్వ్‌డ్ ఆక్సిజన్, బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీవోడీ) వంటివి పరిమిత స్థాయిలోనే ఉన్నాయని తేల్చింది. ఈ నీరు జల జీవరాశులు, చేపల పెంపకానికి, వ్యవసాయానికి సరిపోతుందని పేర్కొంది. ఈ సందర్భంగా బీఎస్‌పీసీబీ ఛైర్మన్ శుక్లా మాట్లాడుతూ.. కేంద్ర కాలుష్య మండలి ప్రమాణాల కంటే గంగానదిలో చాలా చోట్ల ఫీకల్ కోలిఫాం పరిమితికి మించి ఉందని తెలిపారు. కాబట్టి ఈ నీరు స్నానానికి పనికిరాదన్నారు. నదిలో కలిసే మురుగు నీటిని శుద్ధి చేసేందుకు ప్రయత్నిస్తామని వివరించారు

# ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు... చంద్రబాబు, జగన్ సీట్లు ఎక్కడంటే...!

ట్రెజరీ బెంచ్ కు ముందు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు ఆ తర్వాత చీఫ్ విప్, విప్ లకు సీట్లు ప్రతిపక్ష బెంచ్ లో ముందు వరుసలో జగన్ సీటు ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు. సీట్ల కేటాయింపుకు సంబంధించి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు శాసనసభలో ప్రకటన చేశారు. ట్రెజరీ బెంచ్ కు ముందు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు కేటాయించారు. వీరి తర్వాత చీఫ్ విప్, విప్ లకు... ఆ తర్వాత సీనియారిటీ ప్రకారం ఎమ్మెల్యేలకు సీట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు 1వ నెంబర్ సీట్ ను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు 39వ నెంబర్ సీటును కేటాయించినట్టు డిప్యూటీ స్పీకర్ తెలిపారు. వైసీపీ శాసనసభాపక్ష నేత జగన్ కు ప్రతిపక్ష బెంచ్ లో ముందు వరుస సీట్ ను కేటాయించారు

# ఇది మన బెంచ్ మార్క్... తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

తిరుపతిలో హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్... పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, ఛైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

లక్ష్యానికి తొలి అడుగు ఇది

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు.

శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. 'గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఎన్నో వనరులు...వినియోగించుకోండి

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది.

విజయ భారతి
తెలుగు దిన పత్రిక

## పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల

# స్థలం ఇస్తాం అనగాని సత్యప్రసాద్

**ఇళ్ల పట్టాల కోసం 70,232 దరఖాస్తులు వచ్చాయన్న అనగాని**
**జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణమని విమర్శ**
**వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వేల కోట్లు వెళ్లాయని ఆరోపణ**

అందరికీ ఇళ్లు పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలను ఇస్తామని ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీపై శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు రాజశేఖర్, హనుమంతరావు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఈ మేరకు తెలిపారు. ఇప్పటి వరకు ఇళ్ల పట్టాల కోసం 70,232 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. గత ప్రభుత్వం సెంటు స్థలం మాత్రమే ఇస్తే... తమ ప్రభుత్వం రెండు, మూడు సెంట్ల స్థలాన్ని ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణమని అనగాని విమర్శించారు. పార్టీ కార్యకర్తలు, ధనవంతులు, ఉద్యోగులు, సొంత మనుషులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారని అన్నారు. భూముల కొనుగోళ్లలో కూడా పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. డంపింగ్ యార్డుల పక్కనున్న భూములు, వర్షం వస్తే మునిగిపోయే భూములు, శ్మశాన భూములు, నివాసయోగ్యం కాని భూములను రెండింతలు, మూడింతలు అధిక ధరకు ప్రభుత్వంతో కొనిపించారని మండిపడ్డారు. రూ. 10,500 కోట్లతో 26 వేల ఎకరాల ప్రైవేట్ భూములను కొనుగోలు చేశారని... ఇందులో వేల కోట్ల రూపాయలు వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని చెప్పారు.



# ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

ఈ నెల 10 వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం
ఈ నెల 20న పోలింగ్
అదేరోజు సాయంత్రం కౌంటింగ్



**విజయభారతి తెలుగు దినపత్రిక** ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారు. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబుల ఎమ్మెల్సీ పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి తరఫున డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు, పవన్ కోసం పిఠాపురం ఎమ్మెల్యే సీటును త్యాగం చేసిన టీడీపీ నేత వర్మకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మిగిలిన మూడు సీట్లను వివిధ సామాజికవర్గాలకు ఇచ్చే అవకాశం ఉంది. సంఖ్యాబలం లేని వైసీపీకి ఒక్క ఎమ్మెల్సీ స్థానం కూడా దక్కే అవకాశం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ వనితా రాణిని ఈసీ నియమించింది. మరో ఇద్దరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియమించింది. ఈరోజు నుంచే నామినేషన్లను స్వీకరిస్తారు.

# పోసానిపై మరో కేసు నమోదు... ఈసారి ఎక్కడంటే...!



**విజయభారతి తెలుగు దినపత్రిక** ఇప్పటికే పోసానిపై ఏపీలో పదుల సంఖ్యలో కేసులు ఓబులవారిపల్లె పీఎస్ లో నమోదైన కేసులో ఇటీవలే అరెస్ట్ టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై చేసిన వ్యాఖ్యలపై తాజాగా పుత్తూరులో కేసు నమోదు ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఏపీలో మరో కేసు నమోదైంది. ఈసారి చిత్తూరు జిల్లా పుత్తూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోసానిపై ఏపీలో ఇప్పటికే 11 వరకు కేసులు ఉన్నాయి. ఓబులవారిపల్లె పీఎస్ లో నమోదైన కేసులో రాయచోటి పోలీసులు ఇటీవలే అరెస్ట్ చేశారు. ఈ విచారణ కొనసాగుతుండగానే, పీటీ వారెంట్ పై నరసరావుపేట పోలీసులు పోసానిని అదుపులోకి తీసుకుని నేడు కోర్టులో ప్రవేశపెట్టారు. చంద్రబాబు, పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో కోర్టు పోసానికి 10 రోజుల రిమాండ్ విధించింది. దాంతో అతడిని గుంటూరు జైలుకు తరలించారు. ఈ క్రమంలో పుత్తూరులో కొత్త కేసు నమోదైంది. అటు, పోసానిని అరెస్ట్ చేసేందుకు ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసులు సిద్ధంగా ఉన్నారు.

# రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు

## కొత్త జంటలు త్వరగా ఆ పని చేయాలి.. సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు!

**లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధించి సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు**
**కొత్త జంటలు త్వరగా పిల్లలను కనాలని ముఖ్యమంత్రి పిలుపు**
**డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు ఇదొక్కటే మార్గమన్న సీఎం**



విజయభారతి తెలుగు దినపత్రికతమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధించి తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు కొత్త జంటలు త్వరగా పిల్లలను కనాలని అన్నారు. ఎందుకంటే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజిస్తే, తమిళనాట లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు.
సోమవారం నాడు నాగపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ...
నియోజకవర్గాల పునర్విభజన కారణంగా నష్టపోకూడదంటే కొత్తగా పెళ్లైన జంటలు తక్షణమే పిల్లలు కనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. కొత్త జంటలు పిల్లలు కనేందుకు సమయంలో తీసుకోవాలని గతంలో తాను చెప్పానని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనకు సిద్ధమవుతున్నందున ఇప్పుడు పిల్లలను కనాలని, మనం జనాభా పెంచుకోకపోతే నష్టపోతామని సీఎం స్టాలిన్ చెప్పుకొచ్చారు. అదే సమయంలో, కొత్తగా పుట్టే పిల్లలకు తమిళ పేర్లే పెట్టాలని స్పష్టం చేశారు. మరోవైపు ఇదే అంశంపై చర్చించడానికి ఈ నెల 5న భారీ అఖిలపక్ష భేటీకి డీఎంకే సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమావేశానికి రావాలంటూ ఈసీ గుర్తింపు పొందిన 40కి పైగా రాజకీయ పార్టీలకు స్టాలిన్ ప్రభుత్వం ఇప్పటికే ఆహ్వానం పంపిందని సమాచారం.

# గంజాయితో దొరికిపోయిన ఐఐటీ బాబా

**ఇటీవల కుంభమేళాతో ఐఐటీ బాబాగా ఫేమస్ అయిన అభయ్ సింగ్**
**ఛాంపియన్స్ ట్రోఫీలో తప్పుడు జోస్యంతో విమర్శలపాలు**
**ఇటీవల ఓ న్యూస్ డిబేట్ లో తనను కొట్టారని ఆరోపణలు**
**మరోసారి వార్తల్లోకెక్కిన ఐఐటీ బాబా**

విజయభారతి తెలుగు దినపత్రిక ఐఐటీ బాబా పేరిట ఎంతో ఫేమస్ అయిన అభయ్ సింగ్ తాజాగా గంజాయితో దొరికిపోయాడు.
కుంభమేళా సందర్భంగా ఎంతో పాప్యులారిటీ పొందిన ఈ ఐఐటీ బాబా... ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో దాయాదుల పోరు సందర్భంగా... పాక్ పై కోహ్లీ పరుగులు చేయలేడని, ఈ మ్యాచ్ లో బారత్ ఓడిపోతుందని చెప్పాడు. కానీ ఆ మ్యాచ్ లో కోహ్లీ సెంచరీ చేయడం, టీమిండియా గెలవడం అందరికీ తెలిసిందే. దాంతో ఐఐటీ బాబాపై తీవ్ర విమర్శలు వచ్చాయి.
ఆ తర్వాత టీవీ చానల్ డిబేట్ లో తనను కొట్టారని ఆరోపణలు చేశాడు. ఆ వ్యవహారం సద్దుమణిగింది అనుకునే లోపు... లేటెస్ట్  గా గంజాయి వ్యవహారంలో చిక్కుకున్నాడు. గంజాయి కేసులో అతడిని జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. జైపూర్ లో ఓ హెూటల్ లో ఉన్న ఐఐటీ బాబా నుంచి గంజాయి, ఇంకా పలు మాదక ద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది.దీనిపై ఐఐటీ బాబా స్పందిస్తూ... తన వద్ద లభించింది గంజాయి కాదని, ప్రసాదం అని చెప్పుకొచ్చాడు. ఈ ప్రసాదం సేవించడం తప్పు అయితే, కుంభమేళాలో అనేకమంది ఈ ప్రసాదాన్ని తీసుకున్నారని, వాళ్లందరినీ కూడా అరెస్ట్ చేయాల్సి ఉంటుందని అన్నాడు. కాగా, జైపూర్ పోలీసులు అతడిపై ఎన్డీపీఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రోహిత్ శర్మ లావుగా ఉన్నాడన్న

## కాంగ్రెస్ మహిళా నేత వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్

**రోహిత్ శర్మ లావుగా ఉన్నాడు, బరువు తగ్గాల్సిన అవసరం ఉందన్న షామా మహ్మద్**
**రాహుల్ గాంధీ 90 ఎన్నికల్లో ఓడినా ఆయన కెప్టెన్సీ ఆకట్టుకుంటోందా? అని చురక**
**డకౌట్ అయిన కాంగ్రెస్ వాళ్లు రోహిత్ శర్మ గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని ఆగ్రహం**



విజయభారతి తెలుగు దినపత్రిక టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై విమర్శలు చేసిన మాజీ స్పోర్ట్స్ జర్నలిస్టు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు షామా మహ్మద్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రోహిత్ శర్మ చాలా లావుగా ఉన్నాడని, ఆయన బరువు తగ్గాల్సిన అవసరం ఉందని ఆమె వ్యాఖ్యానించారు. కపిల్ దేవ్, సచిన్, గంగూలీ, ధోనీ, ద్రావిడ్, కోహ్లీలతో పోలిస్తే సాధారణ ఆటగాడని కూడా అన్నారు. రోహిత్ శర్మ ఆకారంపై మాట్లాడిన కాంగ్రెస్ నాయకురాలిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ 90 ఎన్నికల్లో ఓడిపోయినా రాహుల్ గాంధీ కెప్టెన్సీ వారిని ఆకట్టుకుంటోందని, కానీ రోహిత్ శర్మ కెప్టెన్సీ మాత్రం ఆకట్టుకునేలా లేదా? అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఎద్దేవా చేశారు. అయినా రాహుల్ గాంధీ నాయకత్వంలో పని చేసే మీకు కెప్టెన్సీ విలువ ఏం తెలుస్తుందని చురక అంటించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడుసార్లు డకౌట్ అయిందని బీజేపీ మరో నేత షెహజాద్ పూనావాలా అన్నారు. డకౌట్ అయిన వాళ్లు రోహిత్ శర్మ గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.తాను చేసిన వ్యాఖ్యలను షామా మహ్మద్ సమర్థించుకున్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ తనకు ఉందని, రోహిత్ శర్మ ఫిట్‌నెస్ గురించి తాను సాధారణ ట్వీట్ మాత్రమే చేశానని, అది బాడీ షేమింగ్ కాదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఒక క్రీడాకారుడు ఫిట్‌గా ఉండాలని తాను ఎప్పుడూ కోరుకుంటానని అన్నారు. రోహిత్ శర్మ బరువు ఉన్నాడు కాబట్టే తాను ట్వీట్ చేశానని పేర్కొన్నారు.

# ప్రకృతి వైద్యం కోసం కేరళ వెళ్లిన అల్లు అరవింద్

.

విజయభారతి తెలుగు దినపత్రిక ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ప్రకృతి వైద్యం కోసం కేరళ వెళ్లారు. ఈ విషయాన్ని అల్లు ఫ్యామిలీ సన్నిహితుడు నిర్మాత బన్నీ వాసు వెల్లడించారు. కేరళలోని ఓ ప్రఖ్యాత వెల్ నెస్ సెంటర్ ను అల్లు అరవింద్ సందర్శిస్తారని బన్నీ వాసు తెలిపారు. ఈ వెల్ నెస్ సెంటర్ లో బరువు తగ్గేందుకు ప్రకృతి చికిత్సలు ఉంటాయని వివరించారు. అల్లు అరవింద్ ఈ సెంటర్ లో కొన్నాళ్ల పాటు చికిత్స పొందుతారని పేర్కొన్నారు. కాగా, అల్లు అరవింద్ కు చెందిన గీతా ఆర్ట్స్ సంస్థ బాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ ఛావాను తెలుగులో రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ హిస్టారికల్ మూవీ తెలుగులో మార్చి 7న థియేటర్లలోకి రానుంది. ఇందులో విక్కీ కౌశల్ శంభాజీ మహరాజ్ గా అద్భుత నటనను ప్రదర్శించాడు. బాక్సాఫీసు వద్ద ఈ సినిమాకు కాసుల వర్షం కురుస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటించింది.



# పోసాని కృష్ణమురళిని కఠినంగా శిక్షించాలి

# గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**పోసాని ఓ మూర? శిఖామణి అన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి**
**ఆడబిడ్డల గురించి మాట్లాడే ముందు ఆలోచించుకోవాలని హితవు**
**జగన్ సర్కార్ చేసిన అప్పులను తమ ప్రభుత్వం తీర్చిందని వెల్లడి**



విజయభారతి తెలుగు దినపత్రిక సినీ నటుడు పోసాని కృష్ణమురళి ఓ మూర? శిఖామణి అని టీడీపీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఎదుటివారి కుటుంబ సభ్యుల గురించి, వారి ఆడబిడ్డల గురించి మాట్లాడే ముందు ఆలోచించుకోవాలని చెప్పారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసానిని కఠినంగా శిక్షించాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు కూటమికి అనుకూలంగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని బుచ్చయ్య చౌదరి అన్నారు. జగన్ సర్కార్ చేసిన రూ. 43 వేల కోట్లు అప్పులను తమ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ బడ్జెట్ రూ. 3 లక్షల మార్క్ ను దాటిందని... ఆ ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. ఈసారి బడ్జెట్ లో అన్ని రంగాలకు తగిన ప్రాధాన్యతను ఇచ్చినట్టు తెలిపారు. వ్యవసాయ, సంక్షేమ, అభివృద్ధి, పారిశ్రామిక, సేవా రంగాలకు గత ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు కేటాయించినట్టు తెలిపారు. వైసీపీ హయాంలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, తమ ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల రోడ్లను బాగుచేసిందని చెప్పారు.

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఓట్ల లెక్కింపులో కొనసాగుతున్న ఎలిమినేషన్

**ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు**
**నేడు ఓట్ల లెక్కింపు**
**ఆరు రౌండ్ల పాటు కొనసాగనున్న లెక్కింపు**

**జయభారతి తెలుగు దినపత్రిక** ఉత్తరాంధ్ర జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. కౌంటింగ్ ప్రక్రియలో ప్రస్తుతం ఎలిమినేషన్ కొనసాగుతోంది. రెండో రౌండ్ లో అభ్యర్థి శివప్రసాదరావు ఎలిమినేట్ అయ్యారు. మూడో రౌండ్ లో అభ్యర్థి పద్మావతి ఎలిమినేట్ అయ్యారు. నాలుగో రౌండ్ పూర్తయ్యే సరికి అభ్యర్థి శ్రీనివాసులుకు 7,230 ఓట్లు, అభ్యర్థి రఘువర్మకు 6,850 ఓట్లు లభించాయి.
కాగా, మ్యాజిక్ ఫిగర్ 10,068 ఓట్లు సాధించిన అభ్యర్థి విజేతగా నిలుస్తాడు. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఆరు రౌండ్లు ఉంటాయి.



# శాసనమండలిలో బొత్సకు దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చిన అచ్చెన్నాయుడు...

**అచ్చెన్న మాట్లాడుతుండగా బొత్స అభ్యంతరం**
**ఉండమ్మా... అంటూ అచ్చెన్న వ్యాఖ్యలు**
**బొత్స తన గురించి వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని వెల్లడి**
**ఎమ్మెల్యే అయ్యాడు, మంత్రి అయ్యాడు అంటూ మాట్లాడుతున్నారని వివరణ**
**మీలాగా గాలి వీస్తే గెలవడం, గాలి వీయకపోతే ఓడిపోవడం తన చరిత్రలో లేదని స్పష్టీకరణ**



**జయభారతి తెలుగు దినపత్రిక** ఏపీ శాసనమండలి సమావేశాలలో ఇవాళ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఓ అంశంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతుండగా, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో అచ్చెన్నాయుడు స్పందిస్తూ... ఉండమ్మా, ఎవరైనా మాట్లాడొచ్చు... వాళ్లు, వీళ్లు మాత్రమే మాట్లాడాలని లేదు... ఎవరైనా స్పందించి మాట్లాడొచ్చు... సమష్టి బాధ్యతతో మాట్లాడొచ్చు... మేం చెప్పింది తప్పయితే దానికి నువ్వు మాట్లాడాలి... మేం మాట్లాడకూడదు అంటే అది తప్పు అంటూ బదులిచ్చారు. అచ్చెన్న ఈ క్రమంలో బొత్సకు అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. "అధ్యక్షా... ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి అధ్యక్షా. గౌరవనీయ బొత్స సత్తిబాబు గారు నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడారు. ఏదో ఎమ్మెల్యే అయ్యాడు, మంత్రి అయ్యాడు అంటూ మాట్లాడారు. నేను నిరంతరం ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తిని. మీలాగా గాలి వీస్తే గెలవడం, గాలి వీయకపోతే ఓడిపోవడం ఎప్పుడూ నా లైఫ్ లో లేదు. గాలి వీచినా, గాలి వీయకపోయినా... ఎలాంటి క్లిష్ట సమయంలో అయినా గెలిచే వ్యక్తిని నేను. నాకెప్పుడూ పదవుల మీద వ్యామోహం లేదు. పదవి ఉన్నా, పదవి లేకపోయినా నిరంతరం ప్రజల కోసం పనిచేసే తత్వం నాది" అంటూ అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఎట్టకేలకు ఆ యూట్యూబర్ కు సుప్రీంకోర్టులో ఊరట

**ఇటీవల పాడ్ కాస్ట్ లో విపరీత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ అల్హాబాదియా**
**తల్లిదండ్రుల శృంగారం గురించి అడిగి విమర్శలపాలు**
**యూట్యూబర్ పై పలు రాష్ట్రాల్లో కేసులు నమోదు**
**సుప్రీంకోర్టును ఆశ్రయించిన యూట్యూబర్**



**జయభారతి తెలుగు దినపత్రిక** తల్లిదండ్రుల శృంగారం గురించి ఓ పాడ్ కాస్ట్ లో విపరీత ప్రశ్నలు అడిగి చిక్కుల్లో పడిన యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియాకు ఎట్టకేలకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రణవీర్ అల్హాబాదియా నిర్వహించిన ఇండియాస్ గాట్ లేటెంట్ ఎపిసోడ్ వివాదాస్పదం అయింది. అతడిపై అసోంలోని గువాహటిలో కేసు నమోదైంది. పలు ఇతర రాష్ట్రాల్లోనూ ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి.
దాంతో సదరు యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తనపై నమోదైన కేసులను కలిపి విచారించాలని, గువాహటి పోలీసులు అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరాడు. అతడి పిటిషన్ పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఇండియాస్ గాట్ లేటెంట్ పాడ్ కాస్ట్ ను నిలిపివేయాలన్న ప్రాసిక్యూషన్ వాదనలను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఆ పాడ్ కాస్ట్ ను కొనసాగించుకోవచ్చని యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియాకు ఉపశమనం కల్పించింది. ముఖ్యంగా, తాము తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు అతడిని అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించింది. అదే సమయంలో, యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియాకు కూడా మొట్టికాయలు వేసింది. భావప్రకటన స్వేచ్ఛ ఉంది కదా అని నోటికొచ్చినట్టు మాట్లాడొద్దని స్పష్టం చేసింది. అశ్లీల పదాలు వాడుతూ హాస్యం పుట్టించాలని ప్రయత్నించడం సరికాదని పేర్కొంది. భావ ప్రకటన స్వేచ్ఛను నైతికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అతడికి హితవు పలికింది.

# ఆరేళ్ల క్రితం మాట్లాడితే ఇప్పుడు అరెస్ట్ చేశారు: రోజా

**పోసాని అరెస్ట్ అక్రమమన్న రోజా**
**తప్పులను ఎత్తి చూపితే చంద్రబాబు సహించలేకపోతున్నారని విమర్శ**
**కూటమి నేతలకు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరిక**

**జయభారతి తెలుగు దినపత్రిక** సినీ నటుడు పోసాని కృష్ణమురళిని అరెస్ట్ చేయడం దారుణమని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా అన్నారు. ఎప్పుడో ఆరేళ్ల క్రితం మాట్లాడితే... మనోభావాలు దెబ్బతిన్నాయని ఇప్పుడు అరెస్ట్ చేశారని మండిపడ్డారు. అన్యాయంగా బీఎన్ఎస్ 111 సెక్షన్ కింద కేసు పెట్టి అక్రమంగా ఇరికించారని విమర్శించారు. ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ గతంలో చంద్రబాబు, బాలకృష్ణ, లోకేశ్ మాట్లాడలేదా? అని ప్రశ్నించారు. వాళ్లపై ఇదే సెక్షన్ కింద కేసు నమోదు చేయగలరా? అని సవాల్ విసిరారు. వైసీపీ సానుభూతిపరులకు సాయం చేయవద్దని చంద్రబాబు చెప్పడం దారుణమని రోజా అన్నారు. వైసీపీ వాళ్లు కట్టే పన్నులను ప్రభుత్వం తీసుకోవడం లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఎదురు మాట్లాడినా, ఆయన తప్పులను ఎత్తిచూపినా సహించలేకపోతున్నారని... వాళ్లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో వేస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో రాష్ట్రాన్ని పాలిద్దామనుకుంటే... రేపు మళ్లీ అదే రిపీట్ అవుతుందని అన్నారు. జగన్ సీఎం అయిన తర్వాత కూటమి నేతలకు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా చంద్రబాబు నెరవేర్చలేదని విమర్శించారు. మొన్నటి బడ్జెట్ తో ఇది మంచి ప్రభుత్వం కాదు, ముంచే ప్రభుత్వం అనే విషయం ప్రజలకు అర్థమయిందని అన్నారు.



# తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**జయభారతి తెలుగు దినపత్రిక** తెలంగాణలో కాంగ్రెస్ ఇంఛార్జి మారారన్న మహేశ్వర్ రెడ్డిఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్యడిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యంతెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మారారని, ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఇంఛార్జిగా రాహుల్ గాంధీ టీమ్ నుండి పెట్టినట్లు చెప్పారు.ముఖ్యమంత్రి మార్పు మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించినట్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మార్పు కోసం ఆమె కిందిస్థాయి నుండి సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రాబోయే డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే తాను మరో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి ఇటీవల వనపర్తి సభలో అన్నారని, కానీ



ఆయనకు ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే ఢిల్లీ నుండి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం అవసరమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాడి తప్పిందని, మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని ఆయన అన్నారు. ఏ మంత్రి కూడా ముఖ్యమంత్రిని ఖాతరు చేయడం లేదని విమర్శించారు.

# అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది సబితా ఇంద్రారెడ్డి

**ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శ**

**కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్**

**కాంగ్రెస్ నేతల మాటలు మినహా చేతలు లేవన్న సబితా ఇంద్రారెడ్డి**



**జయభారతి తెలుగు దినపత్రిక** అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కల్యాణ లక్ష్మి డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని ఆమె అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ముఖ్యమంత్రికి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో చిక్కుకుందని వ్యాఖ్యానించారు. ప్రజల మౌలిక సమస్యలను కూడా పరిష్కరించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. కాంగ్రెస్ నేతలు మాటలు చెప్పడం మినహా చేసిందేమీ లేదన్నారు.

# అక్కడ మూడో భాషగా దేనిని నేర్పుతారు?: స్టాలిన్ ప్రశ్న

**జయభారతి తెలుగు దినపత్రిక** మూడో భాషకు అనుమతిస్తే ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారన్న స్టాలిన్ ఉత్తరాదిన మూడో భాషగా దేనిని నేర్పుతారని ప్రశ్న
ఉత్తరాదిన రెండు భాషలే నేర్పిస్తే, ఇక్కడ మూడోది ఎందుకని ప్రశ్న
త్రిభాషా సూత్రాన్ని అమలు చేస్తే, ఉత్తరాదిన మూడో భాషగా దేనిని నేర్పిస్తారని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో వివాదం కొనసాగుతోంది. స్టాలిన్ త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్నారు. త్రిభాషా సూత్రాన్ని స్టాలిన్ వ్యతిరేకించడంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ అంశంపై స్పందించారు. తమిళనాడులో విద్యార్థులకు మూడో భాషను నేర్చుకోవడానికి ఎందుకు అనుమతించడం లేదని కొంతమంది తమను అడుగుతున్నారని, మరి ఉత్తరాదిలో మూడో భాషగా దేనిని నేర్పుతారో చెప్పడం లేదని ప్రశ్నించారు. అక్కడ రెండు భాషలను మాత్రమే బోధిస్తున్నట్లయితే ఇక్కడ దక్షిణాదిలో మూడు భాషలను నేర్చుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.



# త్వరలో జనసేనలోకి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే... పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్

**జయభారతి తెలుగు దినపత్రిక** నేడు మంగళగిరి వచ్చిన పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ తో భేటీ పార్టీలో చేరే విషయంపై చర్చ మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలో పార్టీ కండువా కప్పుకునే అవకాశం ఇవాళ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తన కుటుంబ సభ్యులతో సహా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని పెండెం దొరబాబు చెప్పగా, పవన్ కల్యాణ్ అందుకు ఆమోదం తెలిపారు. ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభలో దొరబాబు జనసేన కండువా కప్పుకుంటారని తెలుస్తోంది.
పెండెం దొరబాబు 1999లో బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1999 ఎన్నికల్లో ఓటమిపాలైన ఆయన... 2004 ఎన్నికల్లో గెలుపొందారు. 2009లో బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చారు. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైసీపీలోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే 2024 ఎన్నికల్లో దొరబాబుకు వైసీపీ టికెట్




ఇవ్వలేదు. ఆయన స్థానంలో వంగా గీతకు టికెట్ ఇవ్వగా... ఆమె పవన్ కల్యాణ్ చేతిలో ఓడిపోయారు.

# సచివాలయం నుంచి ఇంటికి వెళుతుంటే చిట్ ఫండ్ బాధితులు వచ్చారు: సీఎం చంద్రబాబు

**జయభారతి తెలుగు దినపత్రిక** సోషల్ మీడియాలో చంద్రబాబు ఆసక్తికర పోస్టు సాయి సాధన చిట్ ఫండ్ కంపెనీ మోసం చేసిందంటూ ట్వీట్ బాధితులంతా నరసరావుపేటకు చెందిన వారని వెల్లడి
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా ఆసక్తికర విషయం వెల్లడించారు. ఇవాళ తాను సచివాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ఉండవల్లి నివాసం వద్దకు చిట్ ఫండ్ బాధితులు వచ్చారని తెలిపారు. దాంతో వారి వద్దకు వెళ్లానని, వారంతా పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందినవారని... సాయి సాధన అనే చిట్ ఫండ్ కంపెనీ తమను మోసం చేసిందని వాపోయారని చంద్రబాబు వివరించారు. "ఈ వ్యవహారంలో సుమారు 600 మంది నష్టపోయినట్టు తెలుస్తోంది. కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్మును చిట్ ఫండ్ యాజమాన్యం చేసిన మోసం కారణంగా పోగొట్టుకున్నామన్న ఆవేదన వారి మాటల్లో కనిపించింది. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పాను. తప్పు చేసిన వారిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.




# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపు

**జయభారతి తెలుగు దినపత్రిక** నేడు మంగళగిరి వచ్చిన పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ తో భేటీ పార్టీలో చేరే విషయంపై చర్చ మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలో పార్టీ కండువా కప్పుకునే అవకాశం ఇవాళ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తన కుటుంబ సభ్యులతో సహా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని పెండెం దొరబాబు చెప్పగా, పవన్ కల్యాణ్ అందుకు ఆమోదం తెలిపారు. ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభలో దొరబాబు జనసేన కండువా కప్పుకుంటారని తెలుస్తోంది.
పెండెం దొరబాబు 1999లో బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1999 ఎన్నికల్లో ఓటమిపాలైన ఆయన... 2004 ఎన్నికల్లో గెలుపొందారు. 2009లో బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చారు. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైసీపీలోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే 2024 ఎన్నికల్లో దొరబాబుకు వైసీపీ టికెట్ ఇవ్వలేదు. ఆయన స్థానంలో వంగా గీతకు టికెట్ ఇవ్వగా... ఆమె పవన్ కల్యాణ్ చేతిలో ఓడిపోయారు. ముగిసిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు రెండో ప్రాధాన్యత ఓట్లతో మ్యాజిక్ ఫిగర్ సాధించిన శ్రీనివాసులు నాయుడు తాము రఘువర్మ, శ్రీనివాసులునాయుడు ఇద్దరికీ మద్దతిచ్చామన్న అచ్చెన్నాయుడు ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మ ఓటమిపాలయ్యారు. గాదె శ్రీనివాసులు నాయుడు కౌంటింగ్ తొలి రౌండ్ నుంచి ముందంజలో ఉన్నారు.



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానం నుంచి 10 మంది పోటీ చేయగా, ఎలిమినేషన్ లో 8 మంది పోటీ నుంచి నిష్క్రమించారు. చివరికి శ్రీనివసలు నాయుడు, రఘువర్మ మిగలగా... రెండో ప్రాధాన్యత ఓట్ల సాయంతో శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్ (10,068) సాధించి విజయం అందుకున్నారు. వైసీపీపై మండిపడిన అచ్చెన్నాయుడు కాగా, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై వైసీపీ

# టీయూడబ్ల్యూజే –ఐజేయూ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**జిల్లా వ్యాప్తంగా జోరుగా సభ్యత్వ నమోదు**

**శేరిలింగంపల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి.**



శేరిలింగంపల్లి విజయ భారతి న్యూస్ బీ త్వరలో జరిగే టీయూడబ్ల్యూజే – ఐజేయూ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మార్చి నెల ఒకటో తేదీ నుండి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు, మంచి స్పందన లభించిందన్నారు. త్వరలో జిల్లా మహాసభలు నిర్వహించాలని ఇటీవలే జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించచనున్నట్లుఅందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గములో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టుల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా యూనియన్ లో చేరిన వివిధ మీడియా సంస్థలకు చెందిన విజయ్, భూమేష్, షకీల్, శశి, ప్రవీణ్, షఫీ, శ్రీనివాస్, ఖాజా తదితరులకు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా సభ్యత్వాన్ని అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి దూపం ప్రసాద్, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మాధవ రెడ్డి, ప్రెస్ క్లబ్ ,వైస్ ప్రెసిడెంట్లు ప్రణయ్ ముదిరాజ్, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసీన్, కోశాధికారి వరుణ్, కార్యదర్శి నరేష్, నాగరత్నం, ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు శంకర్, నర్సిహ్మా, షర్ఫ్యుద్దీన్ మహేందర్, బస్వకుమార్, ప్రభాకర్ రెడ్డి, టిల్లు, సీనియర్ జర్నలిస్ట్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.



# బట్టలు ఉతికి ఇస్త్రీ చేసే రోబో...

## ప్రపంచాన్ని ఏఐ కుగ్రామంగా మార్చేస్తోంది.

విజయ భారతి న్యూస్ తాజాగా ఏఐ ఆధారిత రోబోను పరిచయం చేశారు. ఈ రోబోలో ప్రత్యేకత ఏంటి అంటే ఈ రోబో బట్టలని ఉతికేస్తుందట ఏఐ అల్గారిథంతో తయారు చేసిన రోబో ఎలాంటి బట్టల మురికినైనా, చేతితో రుద్ది రుద్ది పోగొడుతుంది. ఉతకడమే కాదు ఈ రోబో బట్టలను ఆరేస్తుంది. ఆరేసిన బట్టలను మడతపెడుతుంది. ఆర్డర్ ఇస్తే ఇస్త్రీ కూడా చేసేస్తుందని త్వరలోనే మార్కెట్లోకి వచ్చేస్తుందట ఈ రోబో ఇలాంటి రోబోలు వస్తే చాలా సౌకర్యంగా ఉంటుందని ప్రజలు అంటున్నారు.




# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం కార్యాలయంను ప్రారంభించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి మాదాపూర్ విజయభారతి న్యూస్ బీ మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ, మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు..ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ. ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, చిన్న చిన్న సమావేశాలు







పేట్టుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని, సంఘము సమావేశాలు, కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సంఘం కార్యలయం ను నిర్మించుకోవడం అభినందనియం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువచ్చిన పరిష్కరిస్తానని, మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో నాయకులు మామిడల రాజు, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ కొక్కుల్ల బాల్ రాజు గుప్తా, జనరల్ సెక్రటరీ కొండూరు మురళి గుప్తా,
కోశాధికారి దొడ్ల సుధాకర్ గుప్తా, మండల మాజీ ప్రెసిడెంట్ గోలి రాజు, లింగం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, బద్దం భాస్కర్ గుప్తా, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...

.
బాన్సువాడ నియోజకవర్గం (విజయభారతి) మార్చ్ 3ఈరోజు నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బి,ఆర్,ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 2025 నూతన క్యాలెండర్ లు డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుడిసెల నర్సింలు గౌడ్ యండి అఫ్రోజ్ టేకుర్ల సాయిలు గంపల శంకర్ వెంకట్ సార్ రమేష్ షఫీ డి సాయిలు అల్లం గంగారం నర్సింలు భాస్కర్ అంజయ్య గంగారం మరియు బరాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

శేరిలింగంపల్లి విజయ భారతి న్యూస్ బీ శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్ గూడా, పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల




అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

# బస్సుల్లో చిల్లర కష్టాలకు చెక్...

విజయ భారతి న్యూస్ ప్రయాణికులు ఇకపై ఆర్టీసీలో డిజిటల్ చెల్లింపులకు అందుబాటులోకి తీసుకొచ్చిన
తెలంగాణ రాష్ట్రంలోని సిటీ ఆర్టీసీ బస్సుల్లో మొదలైన ఆన్లైన్ టికెటింగ్ ఇక సిటి బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ తో ప్రయాణం యూ,పీ,ఐ పెమెంట్స్ ద్వారా టికెట్ తీసుకునే వెసులుబాటు
ఆటోమేటిక్ ఫెర్ కలెక్షన్ సిస్టంలో భాగంగా ఆన్లైన్ టికెటింగ్ తీసుకొచ్చిన ఆర్టీసీ త్వరలోనే మరిన్ని ఆన్లైన్ సేవలు అందుబాటులోకీ వస్తాయంటున్న ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం ఆన్లైన్ పేమెంట్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని చిల్లర కష్టాలు తీరుతాయని ఆన్లైన్ పేమెంట్ ద్వారా ఆర్టీసీ ప్రయాణికులకు సులభతరం కానుందని అన్నారు.



# హైదరాబాద్‌లోని అక్రమ హోర్డింగులపై హైడ్రా కమిషనర్ కీలక ఆదేశాలు

03 మార్చి 2025 విజయభారతి న్యూస్ అనుమతులు లేని హోర్డింగులను తొలగించాలని ఆదేశం ఆదివారంలోగా యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలన్న హైడ్రా కమిషనర్ తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టీకరణ హైదరాబాద్ నగరంలోని అక్రమ హోర్డింగులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అనుమతులు లేని ప్రకటనల హోర్డింగులను తొలగించాలని ఆదేశించారు. అనుమతులు లేని హోర్డింగులను యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలని స్పష్టం చేశారు. అనుమతులు లేని హోర్డింగులను తొలగించేందుకు వచ్చే ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు యాడ్ ఏజెన్సీలకు తేల్చి చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించి ఏర్పాటు చేసిన హోర్డింగులను ఆ తర్వాత హైడ్రా తొలగిస్తుందని స్పష్టం చేశారు. అక్రమ హోర్డింగుల తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు.



# భారత సామాజిక నిర్మాణంలోనే అసమానతలు ఉన్నవి.

-పెట్టబడిదారి ఉత్పత్తి విధానం సామాజిక సంబంధాలను ధ్వంసం చేస్తున్నది.
-ఉపాధ్యాయలు మౌనంగా ఉండరాదు
-నిరంతర పోరాటమే సామాజిక క్రమాన్ని మార్చగలదు
-ప్రొఫెసర్ కాశీం




గజ్వేల్ 03 మార్చి 2025 విజయభారతి న్యూస్ :టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సు మరియు బి.రాజులు జడ్పీహెచ్ఎస్ రిమ్మనగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఉద్యోగ విరమణ సభలో ముఖ్యఅతిథిలుగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి గారలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి జోన్ కన్వీనర్ జే.శ్రీనివాస్ అధ్యక్షత వహించాడు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ చింతకింది కాశీం
సంక్షోభ కాలంలో మేధావుల పాత్ర అంశంపై మాట్లాడుతూ దేశంలో నేడు ప్రభుత్వాలు పాసింజం మాటున పనిచేస్తున్నాయని నియంతృత్వ ధోరణలను ఎదిరించాల్సిన అవసరం మేధావులపై ఉన్నదని, సంక్షోభ కాలంలో ఏటికి ఎదురీదైన మేధావులు ఎన్ని అణచివేతలు ఎదురైనా సమాజ శ్రేయస్సుకు పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు. భారతదేశం అన్ని మతాలు, కులాలతో సమైక్యతతో కలగలిసిన ప్రజల నివాసమనిభారత దేశ ఉపాధ్యాయులు మేధావులు ప్రజల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు .ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ మేధావులు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వాలను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తూ ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో టిపిటిఎఫ్ పాత్ర చాలా గణనీయమైనదని ఇక్కడి కార్యకర్తలు రాష్ట్రంలోని టిపిటిఎఫ్ కు ఆదర్శమని చెప్పారు ఉపాధ్యాయులుగా మనం పేద పిల్లల విద్య అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యను ప్రైవేటుపరం చేసే ఆలోచనలను , ప్రయత్నాలను మానుకొని ప్రభుత్వ పాఠశాలను మరింత బల పడేటట్లు కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు ప్రకాష్ రావు ఏపీటీఎఫ్ పూర్వాధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.రామచంద్రం,వై.అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నరేందర్ జోన్ పరిధిలోని అధ్యక్షులు నాగరాజు, పర్వతం నరసయ్య ,గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్, రాజనర్సింహ, వెంకట్ గార్లు పాల్గొన్నారు సీనియర్ నాయకులు పి ఎల్లయ్య, దమ్మన్ మల్లయ్య, శంకర్, పరమేశ్వర్, జి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

.

**ఈనెల 17 వరకు వంశీ రిమాండ్ పొడిగింపు సీఐడీ పీటీ వారెంట్ పై విచారణ జరిపిన కోర్టు రేపు తీర్పును వెలువరించే అవకాశం**

03 మార్చి 2025 విజయభారతి న్యూస్ సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారనే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత వల్లభనేని వంశీ రిమాండ్ ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు మరోసారి పొడిగించింది. ఈనెల 17 వరకు రిమాండ్ ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వంశీపై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్ ను కోర్టు విచారించింది. కేసు విచారణ సందర్భంగా వంశీని కోర్టు వర్చువల్ గా విచారించింది. దీనిపై కోర్టు రేపు తీర్పును వెలువరించే అవకాశం ఉంది. దీంతో పాటు బ్యారక్ మార్చాలంటూ వంశీ వేసిన పిటిషన్ ను కూడా కోర్టు విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.







# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన – మిద్దెల మల్లారెడ్డి

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో చేతులెత్తేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

శేరిలింగంపల్లి విజయభారతి న్యూస్ బీ శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమ నిర్మాణాలు పెచ్చుమీరిపోతున్నాయని ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి అన్నారు. కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీ ఏ,బి,సి బ్లాక్ లలో లెక్కకు మించి అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నా వాటిని అడ్డుకోవడంలో ఉన్నత అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని అన్నారు. శ్రీరామ్ నగర్ కాలనీ సి బ్లాక్ ప్లాట్ నెంబర్ 432 యజమాని జిహెచ్ఎంసిలో జి ప్లస్ 2 అంతస్తులకు అనుమతులు తీసుకొని జి ప్లస్ 6 అంతస్తుల అక్రమ నిర్మాణాన్ని నిర్మించిన టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని పలు ప్రధాన ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా నిర్మితమవుతున్నా అధికారులలో మాత్రం చలనం కనిపించడం లేదని అన్నారు.

**ఇదేమంటే సమాధానం చెప్పే నాధుడే లేడు :-**

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే నాధుడు లేదని స్థానిక ప్రజలు భావిస్తున్నారని, అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు దున్నపోతు మీద వాన కురిసిన చందంగా వ్యవహరిస్తున్నారని ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి మండిపడ్డారు. చూద్దాంలే.. చేద్దాంలే.. అంతే తప్ప వాటిని అడ్డుకోవడానికి మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు.ప్రధానంగా సెల్లార్లు, సెట్‌బ్యాక్‌లు, తీసుకోకున్న అంతస్తులకు మించి నిర్మాణాలను చేపట్టడం ఇలా ఎన్ని కంటికి కనిపించినా అధికారులకు, ఏమీ పట్టడం లేదని అధికారులు మౌనంగా ఉండటం పట్ల ప్రజలుసైతం పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలో ఉన్న టి పి ఎస్, చైన్ మెన్, అవుట్ సోర్సింగ్ అధికారులు ఈ అక్రమ నిర్మాణాల అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని అన్నారు.అసలే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ శేరిలింగంపల్లి సర్కిల్ 20లో శేరిలింగంపల్లి, కొండాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీ ఏ, బి, సి, బ్లాక్ లలో అభివృద్ధిలో దూసుకుపోతున్న తరుణంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలకు తావివ్వడం ఎంత వరకు సమంజసమని ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దుల మల్లారెడ్డి అధికారులను ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలను జిహెచ్ఎంసి అధికారులు మొదటిలోనే తుంచి వేసి ఉంటే ఇంత వరకు వచ్చి ఉండేది కాదని అన్నారు. ఈ అక్రమ నిర్మాణాలు వృక్షంలా పెరగడానికి ముందే చర్యలు తీసుకుంటే బాగుండేదని అన్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు మేల్కొని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు.

**అక్రమ నిర్మాణాలపైన అధికారులు చేతులు ఎత్తేశారా...?**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో శేరిలింగంపల్లి సర్కిల్ 20 అధికారులు డబ్బుకు దాసోహమై అక్రమ నిర్మాణాలను సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని మద్దెల మల్లారెడ్డి అన్నారు. అందుకనే అధికారులు అక్రమ నిర్మాణాలపై చేతులెత్తేశారా ? అనే సందేహం కలుగక మానదు. అక్రమ నిర్మాణాలపై అవగాహన కల్గి ఉంటే ఉన్నతాధికారులకు వివరించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సింది పోయి వాటికి పూర్తి స్థాయిలో సహకరిస్తున్నట్లుగా అధికారులు వ్యవహరించడం ఏంటనే సందేహం కలుగుతుందని అన్నారు.



మిద్దెల మల్లారెడ్డి ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు



# ఘనంగా జర్నలిస్ట్ ప్రణయ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

.

శేరిలింగంపల్లి విజయ భారతి న్యూస్ బీ టీయూడబ్ల్యూజే – ఐజేయు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ ప్రణయ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం రోజు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రణయ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టియుడబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీం పాషాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని ప్రణయ్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాధవరెడ్డి, ధూపం ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు దొడ్ల శ్రీనివాస్, కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసిన్, కార్యదర్శి సాద నరేష్, కార్యవర్గ సభ్యులు శంకర్, మహేందర్, జర్నలిస్టులు భూమేష్, విజయ్ ప్రవీణ్ నరసింహసాగర్, ప్రవీణ్ కుమార్, శశికాంత్, షఫీ, షకీల్, బసవరాజ్, ప్రభాకర్ రెడ్డి, సాల్వడర్, సీనియర్ జర్నలిస్టు నగేష్, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ ప్రణయ్ ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్.

# ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతాం: మంత్రి నారా లోకేశ్

**లెర్నింగ్ ఎక్సలెన్స్, జీవో 117 రద్దుపై ఎమ్మెల్యేలతో మంత్రి లోకేశ్ సమావేశం**
**చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని వెల్లడి**
**గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని విమర్శలు**




03 మార్చి 2025 విజయభారతి న్యూస్ అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఉండవల్లి నివాసంలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ (లీప్), జీవో 117 రద్దు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై కూటమి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ 3 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమూలన ప్రక్షాళన చేసి, దేశంలోనే ఏపీ విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయానికి అనుగుణంగా తాను విద్యాశాఖ మంత్రిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించవచ్చని తెలిపారు. విద్యావ్యవస్థ కోట్లాదిమంది జీవితాలపై ప్రభావాన్ని చూపుతుందన్నారు. యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో జీవో 117 దుష్ఫలితాల గురించి అనేక మంది నాయకులు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని చెప్పారు. వారంతా ప్రైవేటు స్కూళ్ల వైపు మళ్లారని తెలిపారు. గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని చెప్పారు.

**జాతీయ సగటు కంటే క్షీణత**

2024 నివేదిక %ఖీూచీ% నైపుణ్యాలలో క్షీణతను తెలియజేస్తుంది. 8వ తరగతి విద్యార్థుల్లో 55% మంది విద్యార్థులు కనీసం భాగహారం చేయలేకపోతున్నారు. 10వ తరగతిలో గ్రేడ్-3 విద్యార్థుల్లో 9 మందికి ప్రాథమిక సంఖ్యా నైపుణ్యాలు కూడా లేవు. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (%ూ+×%) 2021-22 నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ విద్య శిక్షణ డొమైన్‌లో 60 పాయింట్లు సాధించింది. ఇది పెద్ద రాష్ట్రాల సగటు 66 కంటే తక్కువ.

**గత ప్రభుత్వ పొరపాటును సరిదిద్దేందుకే జీవో 117రద్దు**

గత ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దేందుకు జీవో 117ను రద్దు చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. పాఠశాల విద్యలో ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కూల్ బ్యాగ్స్, గుడ్లు, చిక్కీలకు రూ.4,300 కోట్లకు పైగా బకాయిలు పెట్టారు. ఎటువంటి ముందస్తు వ్యూహం లేకుండా సీబీసీబీఎస్ఈ, ఐబీల పేరుతో హడావిడి చేశారు. సీబీఎస్ఈ విధానం ప్రవేశపెట్టిన పాఠశాలల విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తే 90 శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఐబీ నివేదిక పేరుతోనే రూ.5 కోట్లు దుర్వినియోగం చేశారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్ మెంట్ ఎండి గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ కు రూ. 12,400 కోట్లు ఖర్చు చేస్తున్నాం: మంత్రి గొట్టిపాటి

**రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న గొట్టిపాటి**
**40,336 కనెక్షన్లు మంజూరు చేశామని వెల్లడి**
**డిస్కమ్ ల మధ్య రేట్లలో అంతరం లేకుండా చూస్తామన్న మంత్రి**

03 మార్చి 2025 విజయభారతి న్యూస రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే 40,336 వ్యవసాయ కనెక్షన్ లు మంజూరు చేశామని తెలిపారు. 22,709 కనెక్షన్ లు రైతులకు ఇచ్చి, ఇప్పటికే వినియోగంలోకి తెచ్చామని వెల్లడించారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కు రూ. 2.60 లక్షలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్ కు రూ. 12,400 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్ ఫార్మర్లు కొనుగోలు చేశారని... ఇకపై అలా జరగకుండా చూస్తామని గొట్టిపాటి చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే ఫిర్యాదు చేసి వివరాలు ఇస్తే... కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఇస్తామని తెలిపారు. డిస్కమ్ ల మధ్య రేట్లలో అంతరం లేకుండా చూస్తామని చెప్పారు.




# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి

**కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి**
**ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి**
**బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**




03 మార్చి 2025 విజయభారతి న్యూస్ కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై కూడా అభ్యంతరం తెలిపామని వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణకు సంబంధించి గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు.కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్తులో గోదావరి జలాల విషయంలోనూ వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు కానీ అన్ని సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి బనకచర్లపై ఏపీ ప్రభుత్వం ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపు పైనా చర్చించినట్లు చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగినట్లు చెప్పారు. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు అడిగామని మంత్రి తెలిపారు. టెలిమెట్రీలకు అవసరమైతే ఏపీ వాటాను కూడా భరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# జీఎస్టీ వసూళ్లు తగ్గడంపై కేటీఆర్ విమర్శలు

**కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదకారి అని కేటీఆర్ ఆగ్రహం**
**గత ఏడాది పది శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు ఒక్క శాతం వృద్ధికి పడిపోయాయన్న కేటీఆర్**
**చెత్త నిర్ణయాలతో ఆర్థిక రంగంలో విధ్వంసం జరిగిందన్న కేటీఆర్**

03 మార్చి 2025 విజయభారతి న్యూస తెలంగాణలో జీఎస్టీ రాబడులు తగ్గడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదకారి అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఏడాది క్రితం చెప్పిందే ఈరోజు అక్షరాలా నిజమైందని అన్నారు. గత ఏడాది పది శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటు అన్నారు.చెత్త నిర్ణయాలతో తెలంగాణ ఆర్థిక రంగంలో విధ్వంసం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం అని ఆయన అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని అన్నారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి ముఖ్యమంత్రి రాసుకునే చీకటి చరిత్ర ఇదేనా? అని ధ్వజమెత్తారు.



# యాదగిరిగుట్టకు వెళుతుండగా కారులో మంటలు... తప్పిన ప్రాణాపాయం

03 మార్చి 2025 విజయభారతి న్యూస్ గజ్వేల్ నుంచి భువనగిరికి వెళ్లే దారిలో కారులో మంటలు కారులో నుంచి పొగలు రావడం గమనించిన డ్రైవర్ కారులో నుంచి ప్రయాణికులు దిగడంతో తప్పిన ముప్పు

యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం యాదగిరిగుట్టకు వెళుతుండగా కారులో మంటలు చెలరేగి, తృటిలో ప్రాణాపాయం తప్పిన ఘటన తెలంగాణలో జరిగింది. గజ్వేల్ నుండి భువనగిరికి వెళ్లే దారిలో ప్రమాదవశాత్తు కారులో మంటలు చెలరేగాయి. తుర్కపల్లి సమీపంలోకి రాగానే కారు ముందు భాగం నుండి పొగలు వచ్చాయి. ఇది గమనించిన డ్రైవర్ ప్రయాణికులను అప్రమత్తం చేశాడు.

వెంటనే అందరూ కారులో నుంచి కిందకు దిగడంతో ముప్పు తప్పింది. కారు మంటల్లో చిక్కుకుంది. ప్రమాదంపై పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైరింజన్‌తో ప్రమాదస్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ప్రమాదం సమయంలో అటుగా వెళుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు.



# మనుషులు చేసే పనులు యంత్రాలు చేస్తే...

.

03 మార్చి 2025 విజయభారతి న్యూస్ చికెన్ కొట్టడం, గొడ్డు మాంసం, పంది మాంసాన్ని గ్రిల్ చేసేందుకు దారంతో చుట్టడం, కొబ్బరి బోండాలు కొట్టడం, బంగాళాదుంపల తొక్కు ఒలవడం... ఇవన్నీ మనుషులు చేసే పనులుగానే మనకు తెలుసు. ఇవే పనులను యంత్రాలు చేస్తే ఎలా ఉంటుందో అనుకుంటున్నారో... అయితే ఈ వీడియో చూడండి. ఇందులో ఆయా పనులను మెషీన్ల సాయంతో ఎంతో సులువుగా, వేగంగా చేయడం చూడొచ్చు. ఈ ఫుడ్ ప్రాసెసింగ్ నైపుణ్యాలకు సంబంధించిన టిక్ టాక్ వీడియోకు సోషల్ మీడియాలో విశేష స్పందన వస్తోంది.



# రీల్ కోసం రైలు ప్రయాణికుడికి చెంపదెబ్బ

03 మార్చి 2025 విజయభారతి న్యూస్ రీల్స్ కోసం యువత విపరీత చేష్టలకు, ప్రాణాంతక సాహసాలకు పాల్పడుతుండడం తెలిసిందే. రీల్స్ మోజులో కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. తాజాగా పాట్నాలో ఓ యూట్యూబర్ రీల్ కోసం వెధవ పని చేశాడు. స్టేషన్ లో రైలు కదులుతుండగా... కిటికీ పక్కన కూర్చున్న ప్రయాణికుడి చెంపపై తన ఫ్రెండ్ తో కొట్టించాడు. దాన్ని వీడియో తీశాడు.
సదరు ప్రయాణికుడు ఈ ఘటనతో దిగ్భ్రాంతి చెందాడు. ఈ విషయాన్ని రైల్వే పోలీసులకు దృష్టికి తీసుకెళ్లడంతో వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజి పరిశీలించిన పోలీసులు యూట్యూబర్ రితేష్ కుమార్ ను, అతడి ఫ్రెండ్ ను అరెస్ట్ చేశారు. ఆ యూట్యూబర్ తో క్షమాపణ చెప్పించి వీడియో చిత్రీకరించారు. వ్యూస్ కోసమే ఇలా చేశామంటూ ఆ యూట్యూబర్ వెల్లడించాడు.



# తెలంగాణలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**ఏపీలో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు**
**ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు**
**సాయంత్రంలోగా వెల్లడికానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు**

03 మార్చి 2025 విజయభారతి న్యూస ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమయింది. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో అధికారులు స్ట్రాంగ్ రూమ్ ను తెరిచారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు ఈ సాయంత్రంలోగా వెల్లడికానున్నాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు రావడానికి మాత్రం రెండు, మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఫిబ్రవరి 27న ఏపీ, తెలంగాణల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఏపీలో రెండు పట్టభద్రులు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. తెలంగాణలో ఒక పట్టభద్రులు, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 70 మంది అభ్యర్థులు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 90 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.



# కాంగ్రెస్ నేత హిమానీ నర్వాల్ హత్య కేసు..

## .పోలీసుల అదుపులోకి నిందితుడు సచిన్!

03 మార్చి 2025 విజయభారతి న్యూస్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాంగ్రెస్ యువ నేత హిమానీ నర్వాల్ హత్య
ఆమెను అత్యంత కిరాతకంగా హతమార్చి, మృతదేహాన్ని రోహ్‌తక్-ఢిల్లీ హైవేపై పడేసిన వైనం
రంగంలోకి దిగిన పోలీసులు.. హిమానీని చంపింది ఆమె స్నేహితుడు సచిన్‌గా గుర్తింపు
ఈరోజు ఉదయం నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు
హర్యానాకు చెందిన కాంగ్రెస్ యువ నేత హిమానీ నర్వాల్ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. దుండగులు ఆమెను శనివారం నాడు అత్యంత కిరాతకంగా హతమార్చి, మృతదేహాన్ని సూట్ కేసులో కుక్కి రోహ్‌తక్-ఢిల్లీ హైవేపై పడేశారు. అయితే, తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. హిమానీని హత్య చేసిన నిందితుడు సచిన్ ను పోలీసులు ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకున్నారు.
కాగా, ఈ హత్య కేసును త్వరగా ఛేదించేందుకు పోలీసులు సిట్‌ను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత రంగంలోకి దిగిన పోలీసు దర్యాప్తు బృందాలు మృతురాలి కాల్‌డేటా ఆధారంగా ఆమెను చంపింది స్నేహితుడు సచిన్ అని నిర్ధారించారు. ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో జరిగిన ఘర్షణ కారణంగా ఆమెను నిందితుడు హత్య చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.
ఫిబ్రవరి 28న హిమానీ కాంగ్రెస్ మీటింగ్‌కు హాజరు కావడానికి ముందు ఆమెను కలిసినట్లు సచిన్ పోలీసులతో తెలిపాడు. ఆ సమయంలో తమ ఇద్దరి మధ్య డబ్బు విషయంలో వాగ్వాదం చోటుచేసుకుందని, ఆవేశంలో ఆమె గొంతు కోసి హత్య చేసినట్లు అంగీకరించాడు. ఆ తర్వాత సూట్ కేసులో మృతదేహాన్ని కుక్కి రోహ్‌తక్-ఢిల్లీ హైవేపై పడేసినట్లు చెప్పాడు.



# అగ్రరాజ్యంతో సంబంధాలపై జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు


**ఐరోపా నుంచి పూర్తి మద్దతు ఉందనేది మరోసారి స్పష్టమైందన్న జెలెన్‌స్కీ**
**అమెరికా అధ్యక్షుడు ఆహ్వానిస్తే మరోసారి చర్చలకు వెళతానని వెల్లడి**
**అమెరికాతో**
**సంబంధాలను**




03 మార్చి 2025 విజయభారతి న్యూస్ అగ్రరాజ్యం అమెరికాతో సంబంధాలపై ఉక్రెయిన్ అధినేత జెలన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు ఉక్రెయిన్ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని, అమెరికాతో ఖనిజాల ఒప్పందానికి తాను సిద్ధమేనని పేర్కొన్నారు. అమెరికాతో సంబంధాలను కాపాడుకోగలనని, నిర్మాణాత్మక సంభాషణ కోసం అమెరికా అధ్యక్షుడు ఆహ్వానిస్తే మరోసారి భేటీకి వెళతానని చెప్పారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో శ్వేతసౌధంలో జరిగిన చర్చలు రసాభాసగా మారడంతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే జెలెన్‌స్కీ బయటకు వచ్చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆదివారం ఉక్రెయిన్ %-% రష్యా యుద్ధం ముగింపుపై చర్చించేందుకు లండన్‌లో ఐరోపా దేశాధినేతలతో జెలెన్‌స్కీ సమావేశమయ్యారు. అనంతరం తాజా పరిణామాలపై స్పందిస్తూ సోషల్ మీడియాలో వీడియో సందేశం విడుదల చేశారు. ఐరోపా నుంచి తమకు పూర్తి మద్దతు ఉందనేది మరోసారి స్పష్టమైందన్న జెలెన్ స్కీ ..
శాంతి పునరుద్ధరణ అనే ప్రధాన అంశంపై అంతా ఐక్యంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమకు వాస్తవమైన భద్రతా హామీలు ముఖ్యమన్నారు. యుఎస్ నుంచి తమకు అందుతున్న సాయంపై ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, వారికి కృతజ్ఞతలు తెలుపని రోజు లేదని అన్నారు. సుదీర్ఘ యుద్ధం కాదు.. మాకు శాంతి కావాలి.

# వీరే ఆస్కార్ 2025 విజేతలు

లాస్ ఏంజిల్స్ లో అట్టహాసంగా అస్కార్ అవార్డుల ప్రదానోత్సవం ఉత్తమ సహాయ నటుడిగా కీరన్ కైల్ కల్కిన్
ఉత్తమ సహాయ నటిగా జో సల్దానా



సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, అత్యున్నతమైన ఆస్కార్ అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతి నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషియన్ ఆశిస్తుంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగింది. 97వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవ వేడుకకు సినీ తారలతో పాటు టెక్నీషియన్లు హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్ తో ముగియనుంది. 'ఏ రియల్ పెయిన్' చిత్రంలో నటనకు గానూ కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా...
'ఎమిలియా పెరెజ్'లో నటనకు జో సల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గత ఏడాది బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్ 2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మనదేశం నుంచి నామినేషన్ సొంతం చేసుకున్న అనూజ మూవీకి నిరాశ ఎదురైంది. ఆ విభాగంలో ఐయామ్ నాట్ ఏ రోబో ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా నటి అమేలియా డిమోల్డెన్ బర్గ్ వ్యవహరించారు.



# మేనల్లుడిని పార్టీ నుంచి బహిష్కరిస్తూ మాయావతి సంచలన నిర్ణయం

**పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి**
**పార్టీకి సంబంధించిన కీలక పదవుల నుంచి నిన్న తొలగింపు**
**పార్టీ విధానాలకు హాని కలిగిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరిక.**



03 మార్చి 2025 విజయభారతి న్యూస్.బీఎస్పీ అధినేత్రి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తాను బతికున్నంత కాలం పార్టీలో తన రాజకీయ వారసుడంటూ ఎవరూ ఉండబోరని ఆమె ఇటీవల ప్రకటించారు. అంతేకాదు పార్టీకి సంబంధించిన అన్ని కీలక పదవుల నుంచి అతనిని తొలగిస్తున్నట్లు నిన్న ప్రకటించారు. తాజాగా, ఆయనను పార్టీ నుంచి బహిష్కరించారు.తనకు పార్టీయే ముఖ్యమని, ఆ తర్వాతే తనకు కుటుంబమని నిన్న ఆమె స్పష్టం చేశారు. పార్టీ విధానాలకు హాని కలిగించేలా తన పేరును ఎవరైనా దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపాం౦. బీఎస్పీని రెండు వర్గాలుగా చీల్చి, బలహీనపరిచే ప్రయత్నం చేసిన ఆకాశ్ మామ అశోక్ సిద్ధార్థను గత నెలలో పార్టీ నుండి బహిష్కరించినట్లు తెలిపారు.


# మిర్చి రైతుల గురించి వైసీపీ మాట్లాడడమా?: మంత్రి అచ్చెన్నాయుడు

03 మార్చి 2025 విజయభారతి న్యూసశాసనమండలిలో మిర్చి రైతుల అంశం ప్రస్తావన వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు మిర్చి యార్డులో అవినీతి జరిగిందన్న అచ్చెన్న మిర్చి రైతుల అంశాన్ని చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని వెల్లడి

ఏపీ శాసనమండలిలో మిర్చి రైతుల అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. మిర్చి రైతుల గురించి వైసీపీ నేతలు మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుంటూరు మిర్చి యార్డులో అవినీతి జరిగిందని ఆరోపించారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబుకు వివరించామని... ఆయన మిర్చి ధరలపై ఎగుమతిదారులు, రైతులతో చర్చించారని అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతులకు లబ్ధి చేకూరేలా కేంద్ర. వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తోనూ చంద్రబాబు చర్చించారని తెలిపారు.



# ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్



03 మార్చి 2025 విజయభారతి న్యూస్.పిల్ దాఖలు చేసిన నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ ప్రమాదం జరిగి పది రోజులవుతున్నా కార్మికుల ఆచూకీ లేదని వెల్లడి ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్‌ను దాఖలు చేసింది. ప్రమాదం జరిగి పది రోజులవుతున్నప్పటికీ కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.తెలంగాణ ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటున్నట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ఇరవై నాలుగు గంటలు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సహాయక చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందని కోర్టుకు తెలిపారు. అడ్వొకేట్ జనరల్ తెలిపిన వివరాలను నమోదు చేసిన హైకోర్టు పిల్‌పై విచారణను ముగించింది.

# డీకేకు సీఎం పోస్టుపై కాంగ్రెస్ సీనియర్ నేత వీరప్ప మొయిలీ హాట్ కామెంట్స్

<u>డీకే సీఎం కాకుండా ఎవరూ అడ్డుకోలేరన్న వీరప్ప మొయిలీ</u>
<u>ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందని వెల్లడి</u>
<u>సీఎం పోస్టు ఎవరో బహుమతిగా ఇస్తే తీసుకునేది కాదని, కష్టపడితే వచ్చేదని వ్యాఖ్య</u>
<u>కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పార్టీ మారబోతున్నారంటూ ఊహాగానాలు.</u>

03 మార్చి 2025 విజయభారతి న్యూస్

డీకేకు సీఎం పోస్టుపై కాంగ్రెస్ సీనియర్ నేత
వీరప్ప మొయిలీ హాట్ కామెంట్స్ డీకే సీఎం కాకుండా ఎవరూ అడ్డుకోలేరన్న వీరప్ప మొయిలీ
ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందని వెల్లడి
సీఎం పోస్టు ఎవరో బహుమతిగా ఇస్తే తీసుకునేది కాదని, కష్టపడితే వచ్చేదని వ్యాఖ్య
కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పార్టీ మారబోతున్నారంటూ ఊహాగానాలు ఊపందుకోవడంతో కర్ణాటక రాజకీయం వేడెక్కింది. అయితే, తాను పార్టీకి అత్యంత విధేయుడిననీ, పార్టీ మారబోతున్నట్టు ప్రచారం చేయడం వారి భ్రమ తప్ప మరోటి కాదని చెబుతూ ఆ వార్తలకు డీకే ఫుల్‌స్టాప్ పెట్టారు. అంతలోనే ఇప్పుడు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే శివకుమార్‌ను కర్ణాటక ముఖ్యమంత్రి కాకుండా ఎవరూ అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. డీకేకు సీఎం పదవి కాలపరిమితితో కూడుకున్నదని, దీనిపై ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందని, కచ్చితంగా ఆయన సీఎం అవుతారని, కాకపోతే అందుకు కొంత సమయం పడుతుందని మొయిలీ పేర్కొన్నారు. కరళలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మొయిలీ మాట్లాడుతూ.. డీకే తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ అందుకోవడం వెనక తన పాత్ర కూడా ఉందని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడాయన విజయవంతమైన నేతగా ఎదిగారని, త్వరలో ఆయన సీఎం కావాలని కోరుకుందామని పేర్కొన్నారు. ఎన్ని ఊహాగానాలు వినిపించినా ఆయన సీఎం కాకుండా ఎవరూ అడ్డుకోలేరని తేల్చి చెప్పారు. కర్ణాటక సహా ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డీకే ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. కాబట్టి సీఎం పదవి విషయంలో ఆయన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సీఎం పోస్టు అనేది ఎవరో బహుమతిగా ఇచ్చేది కాదని, ఎంతో కష్టపడితేనే వస్తుందని అన్నారు.రాజకీయం వేడెక్కింది. అయితే, తాను పార్టీకి అత్యంత విధేయుడిననీ, పార్టీ మారబోతున్నట్టు ప్రచారం చేయడం వారి భ్రమ తప్ప మరోటి కాదని చెబుతూ ఆ వార్తలకు డీకే ఫుల్‌స్టాప్ పెట్టారు. అంతలోనే ఇప్పుడు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే శివకుమార్‌ను కర్ణాటక ముఖ్యమంత్రి కాకుండా ఎవరూ అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. డీకేకు సీఎం పదవి కాలపరిమితితో కూడుకున్నదని, దీనిపై ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందని, కచ్చితంగా ఆయన సీఎం అవుతారని, కాకపోతే అందుకు కొంత సమయం పడుతుందని మొయిలీ పేర్కొన్నారు. కరళలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మొయిలీ మాట్లాడుతూ.. డీకే తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ అందుకోవడం వెనక తన పాత్ర కూడా ఉందని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడాయన విజయవంతమైన నేతగా ఎదిగారని, త్వరలో ఆయన సీఎం కావాలని కోరుకుందామని పేర్కొన్నారు. ఎన్ని ఊహాగానాలు వినిపించినా ఆయన సీఎం కాకుండా ఎవరూ అడ్డుకోలేరని తేల్చి చెప్పారు. కర్ణాటక సహా ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డీకే ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. కాబట్టి సీఎం పదవి విషయంలో ఆయన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సీఎం పోస్టు అనేది ఎవరో బహుమతిగా ఇచ్చేది కాదని, ఎంతో కష్టపడితేనే వస్తుందని అన్నారు.








విజయ భారతి
తెలుగు దిన పత్రిక



స్పోర్ట్స్



# ఇదేమన్నా మా సొంత మైదానమా.... మాకు ప్రతిసారి సవాలే దుబాయ్ స్టేడియంపై హిట్ మ్యాన్ కామెంట్




ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లన్నీ దుబాయ్ లోనే ఆడుతున్న టీమిండియా టీమిండియాకు అదే అడ్వాంటేజిగా మారిందంటూ విమర్శలు.వివరణ ఇచ్చిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా దుబాయ్ నుంచి ఎటూ కదలకుండా ఒకే చోట మ్యాచ్ లు ఆడుతుండడం అడ్వాంటేజిగా మారిందని విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై భారత జట్టు సారథి రోహిత్ శర్మ స్పందించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీస్ లో రేపు (మార్చి 4) టీమిండియా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో, రోహిత్ శర్మ ప్రెస్ కాన్ఫరెన్స్ కు హాజరయ్యాడు. ఈ సందర్భంగా దుబాయ్ స్టేడియం గురించి ప్రస్తావించాడు. "దుబాయ్ స్టేడియం ఏమైనా మా సొంత మైదానమా... అన్ని జట్లలాగే మాకు కూడా ఈ మైదానం కొత్తే. ప్రతి మ్యాచ్ కు కొత్త పిచ్ ఇస్తున్నారు... దాంతో ప్రతి మ్యాచ్ మాకు సవాలుగా మారుతోంది. మేం ఈ మైదానంలో మూడు మ్యాచ్ లు ఆడితే, మూడు రకాల పిచ్ లు ఎదురయ్యాయి. దుబాయ్ స్టేడియంలో నాలుగైదు పిచ్ లు ఉన్నాయి... రేపు (మార్చి 4) జరిగే సెమీఫైనల్ కు ఏ పిచ్ వాడతారన్నది నాకు కూడా తెలియదు. పిచ్ తో పనిలేకుండా ఇక్కడి పరిస్థితులకు అలవాటుపడడంపై దృష్టి సారించాం" అని రోహిత్ శర్మ వివరించారు.




# ఇదేమన్నా మా సొంత మైదానమా.... మాకు ప్రతిసారి సవాలే దుబాయ్ స్టేడియంపై హిట్ మ్యాన్ కామెంట్


ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లన్నీ దుబాయ్ లోనే ఆడుతున్న టీమిండియ టీమిండియాకు అదే అడ్వాంటేజిగా మారిందంటూ విమర్శలు

వివరణ ఇచ్చిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా దుబాయ్ నుంచి ఎటూ కదలకుండా ఒకే చోట మ్యాచ్ లు ఆడుతుండడం అడ్వాంటేజిగా మారిందని విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై భారత జట్టు సారథి రోహిత్ శర్మ స్పందించాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీస్ లో రేపు (మార్చి 4) టీమిండియా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో, రోహిత్ శర్మ ప్రెస్ కాన్ఫరెన్స్ కు హాజరయ్యాడు. ఈ సందర్భంగా దుబాయ్ స్టేడియం గురించి ప్రస్తావించాడు. దుబాయ్ స్టేడియం ఏమైనా మా సొంత మైదానమా... అన్ని జట్లలాగే మాకు కూడా ఈ మైదానం కొత్తే. ప్రతి మ్యాచ్ కు కొత్త పిచ్ ఇస్తున్నారు... దాంతో ప్రతి మ్యాచ్ మాకు సవాలుగా మారుతోంది. మేం ఈ మైదానంలో మూడు మ్యాచ్ లు ఆడితే, మూడు రకాల పిచ్ లు ఎదురయ్యాయి. దుబాయ్ స్టేడియంలో నాలుగైదు పిచ్ లు ఉన్నాయి... రేపు (మార్చి 4) జరిగే సెమీఫైనల్ కు ఏ పిచ్ వాడతారన్నది నాకు కూడా తెలియదు. పిచ్ తో పనిలేకుండా ఇక్కడి పరిస్థితులకు అలవాటుపడడంపై దృష్టి సారించాం" అని రోహిత్ శర్మ వివరించారు.

# కేకేఆర్‌కు కొత్త కెప్టెన్ వచ్చేశాడోచ్!

కెప్టెన్ గా అజింక్య రహానేను ఎంపిక చేసిన కోల్‌కతా.వైస్ కెప్టెన్ గా వెంకటేశ్ అయ్యర్ నియామకం ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా యాజమాన్యం ప్రకటన ఐపీఎల్ 2025 సీజన్ కు సంబంధించి కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీ తమ జట్టుకు సారథిని ప్రకటించింది. కెప్టెన్ గా అజింక్య రహానేను ఎంపిక చేసింది. అలాగే వైస్ కెప్టెన్ గా వెంకటేశ్ అయ్యర్‌ను నియమించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా టీమ్ మేనేజ్ మెంట్ కీలక ప్రకటన చేసింది. "అజింక్య రహానే లాంటి సీనియర్ ప్లేయర్ అనుభవం జట్టును ముందుండి నడిపించడంలో సహాయపడుతుంది. అతనికి, కేకేఆర్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న వెంకటేశ్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా తోడ్పాటు అందిస్తాడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో మేము మరోసారి తప్పకుండా టైటిల్ గెలుస్తామని భావిస్తున్నాం" అని కేకేఆర్ సీఈఓ వెంకీ మైసూర్ పేర్కొన్నారు. ఇక గతేడాది శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కేకేఆర్ జట్టు ఐపీఎల్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి అతడిని కోల్‌కతా అంటిపెట్టుకోలేదు. దాంతో వేలంలో శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ దక్కించుకొని సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఇక రహానే గతంలో రాజస్థాన్ రాయల్స్, రైజింగ్ పుణే సూపర్ జాయింట్స్ జట్లకు సారథిగా వ్యవహరించాడు. ఆ అనుభవం కేకేఆర్‌కు ఉపయోగపడనుంది. అలాగే ప్రస్తుతం ముంబయి రంజీ జట్టుకు కూడా అతడే కెప్టెన్‌గా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అందుకే కోల్‌కతా ఫ్రాంచైజీ యాజమాన్యం రహానే అనుభవాన్ని వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుని ఉంటుందని అర్థమవుతోంది.



# ఐపీఎల్-2025 సీజన్‌కు కేకేఆర్ కొత్త జెర్సీ... ఇదిగో వీడియో!

ఈ నెల 22 నుంచి ఐపీఎల్-2025 సీజన్ ప్రారంభం.ఈ సీజన్‌కు సంబంధించి తమ కొత్త జెర్సీని ఆవిష్కరించిన కేకేఆర్

జెర్సీ లాంచ్ వీడియోను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్న ఫ్రాంచైజీ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్

ఐపీఎల్-2025 సీజన్ మరో 19 రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటికే నిర్వాహకులు షెడ్యూల్ ను కూడా విడుదల చేశారు. మార్చి 22 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 18వ సీజన్ జరగనుంది. మొత్తం 13 వేదికల్లో 74 మ్యాచ్ లు జరగనున్నాయి. ఇక ప్రారంభ మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనున్నాయి.ఈ నేపథ్యంలో ఐపీఎల్-2025 సీజన్ కు ముందుగా కేకేఆర్ ఫ్రాంచైజీ తమ కొత్త జెర్సీని ఆవిష్కరించింది. దీనికి సంబంధించిన జెర్సీ లాంచ్ వీడియోను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. ఈ వీడియోలో కోల్‌కతా ఆటగాళ్లు వెంకటేశ్ అయ్యర్, రింకూ సింగ్, అజింక్య రహానేతో పాటు ఇతర ప్లేయర్లు కొత్త జెర్సీని ధరించి కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.







# ఇది కడుపు మండిన కాకి కథ..! నాని 'ప్యారడైజ్' గ్లింప్స్ విడుదల




నాని తాజా చిత్రం 'ప్యారడైజ్' గ్లింప్స్ విడుదల రా స్టేట్‌మెంట్ పేరుతో విడుదల చేసిన చిత్రబృందం 'ప్యారడైజ్' చిత్రంలో వైవిధ్యమైన గెటప్‌లో కనిపిస్తున్న నాని పక్కింటి కుర్రాడిలా కనిపిస్తూ, సాఫ్ట్ లవ్ స్టోరీలతో అందరినీ అలరించిన కథానాయకుడు నాని గత కొంత కాలం నుంచి మాస్ సినిమాల బాట పట్టాడు. ఈ కోవలోనే శ్యామ్ సింగరాయ్, దసరా, సరిపోదా శనివారం వంటి మాస్ కథాంశాలతో సినిమాలు చేసిన నాని మరోసారి రా అండ్ రస్టిక్ ఊర మాస్ కథాంశంతో 'ప్యారడైజ్' పేరుతో ఓ సినిమా చేస్తున్నాడు. ఆయనతో 'దసరా' చిత్రాన్ని తెరకెక్కించిన శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకుడు. ఈ చిత్రానికి సంబంధించిన 'రా స్టేట్‌మెంట్ గ్లింప్స్'ను సోమవారం విడుదల చేశారు.మదర్స్ రా స్టేట్‌మెంట్స్, సన్ రెవల్యూషన్ పేరుతో విడుదలైన ఈ గ్లింప్స్‌ను గమనిస్తే ఓ పవర్‌ఫుల్ వాయిస్‌తో కథాంశాన్ని వివరిస్తూ చెబుతున్న గొంతు మనకు వినిపిస్తుంది. "చరిత్రలో అందరూ చిలుకలు, పావురాల గురించి రాశారు కానీ అదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలేదు. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా.. జమానాల కెల్లి నడిచే శవాల కథ... అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఓ జాతి కథ. ఓ థగడ్ వచ్చి మొత్తం జాతిలో ఓ జోష్ తెచ్చిండు... కాకులు తల్వార్‌లు పట్టినయ్.. ఇది ఆ కాకులను ఒక్కటి చేసిన ఓ లం... కొడుకు కథ. నా కొడుకు నాయకుడైన కథ.. నీయమ్మ" అంటూ చెబుతున్న వాయిస్ ఎండ్ అవుతుంది.ఈ చిత్రంలో నాని గెటప్, ఆయన పాత్ర కూడా ఎంతో వైవిధ్యంగా కనిపిస్తుంది. ఈ గ్లింప్స్ చూస్తున్నంత సేపు దర్శకుడు అందరినీ 'ప్యారడైజ్' సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లినట్లుగా అనిపిస్తుంది. గ్లింప్స్‌ను చూస్తుంటే ఈ రా అండ్ రస్టిక్ సినిమాలో రక్తపాతం, హింస, సంభాషణల విషయంలో డోస్‌ను దర్శకుడు కాస్త పెంచినట్లు తెలుస్తోంది. సినిమా బడ్జెట్ కూడా నాని కెరీర్‌లో అత్యధిక వ్యయంతో నిర్మిస్తోన్న చిత్రమిదే అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 2026 మార్చి 26న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# కాకరేపిన కామాక్షి భాస్కర్ల.. కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చుతున్న భామ



విరూపాక్ష అలాగే మా ఉరి పొలిమేర సినిమాలో తన నటనతో కట్టిపడేసింది. పొలిమేర 2లోనూ తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది కామాక్షి భాస్కర్ల. ఆతర్వాత ఈ అమ్మడు కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాల్లోనూ నటించింది. అలాగే సైతాన్ అనే బోల్డ్ వెబ్ సిరీస్ లో నటించి అందరికి ఆకట్టుకుంది.సరైన క్యారెక్టర్ దొరికితే చాలు తమ నటనతో ప్రేక్షకుల కట్టిపడేస్తున్నారు. అలాంటి వారిలో కామాక్షి భాస్కర్ల ఒకరు. చేస్తుంది చిన్న పాత్రలే అయినా తన నటనతో కట్టిపడేస్తుంది ఈ చిన్నది. సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది.

సరైన క్యారెక్టర్ దొరికితే చాలు తమ నటనతో ప్రేక్షకుల కట్టిపడేస్తున్నారు. అలాంటి వారిలో కామాక్షి భాస్కర్ల ఒకరు. చేస్తుంది చిన్న పాత్రలే అయినా తన నటనతో కట్టిపడేస్తుంది ఈ చిన్నది. సినిమాలో తన నటనతో

# బంగారు చేపల మెరిసిన యాపిల్ బ్యూటీ.. మెస్మరైజ్ చేసిన హన్సిక



దేశముదురు తరువాత, నటి హన్సిక మోత్వానీ 2011 సంవత్సరంలో సూరజ్ దర్శకత్వం వహించిన మాప్పిళ్ళై' చిత్రంతో తమిళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత తెలుగులో వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా మారిపోయింది.తెలుగులో ఎన్టీఆర్, రామ్ పోతినేని, ప్రభాస్ తో బిల్లా, రవితేజతో పవర్ సినిమాలు చేసింది హన్సిక. హన్సిక తెలుగు, తమిళ్ తో కన్నడలోనూ ఒక సినిమా చేసింది హన్సిక.యాపిల్ బ్యూటీ హన్సిక మోత్వానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 2007లో దేశముదురు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. అల్లు అర్జున్ హీరోగా నటించిన ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది.

యాపిల్ బ్యూటీ హన్సిక మోత్వానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 2007లో దేశముదురు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. అల్లు అర్జున్ హీరోగా నటించిన ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది.దేశముదురు తరువాత, నటి హన్సిక మోత్వానీ

# రష్మికకు తప్పకుండా బుద్ధి చెప్తాం: కర్ణాటక కాంగ్రెస్ నేతలు

**ఆహ్వానించినప్పటికీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఆమె రాకపోవడమే ఇందుకు కారణం కన్నడను రష్మిక నిర్లక్ష్యం చేస్తున్నారని మండి ఎమ్మెల్యే రవికుమార్ ఆగ్రహం తాను హైదరాబాదీనని చెప్పుకోవడమేంటని మండిపాటు**



కన్నడ నటీనటులపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఫైర్ నటి రష్మిక మందన్నకు బుద్ధి చెబుతామని కర్ణాటక కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఆహ్వానించినప్పటికీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఆమె రాకపోవడమే ఇందుకు కారణం. వివిధ భాషల్లో నటిస్తున్న రష్మిక కన్నడను నిర్లక్ష్యం చేస్తున్నారని తాజాగా మండి ఎమ్మెల్యే రవికుమార్ గౌడ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్మిక తాను హైదరాబాదీనని చెప్పుకోవడమేంటని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చెప్పినట్టు సినిమా పరిశ్రమ వాళ్లకు నట్లు, బోల్టులు బిగించాల్సిన అవసరం ఉందని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ... " 'కిరిక్ పార్టీ' అనే కన్నడ మూవీతో ఈ రాష్ట్రంలోనే రష్మిక తన సినీ కెరీర్‌ను ప్రారంభించారు. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరు కావాలని గతేడాది ఆమెను మేము చాలాసార్లు కలిశాం. కానీ, ఆమె మాత్రం అందుకు అంగీకరించలేదు. తాను రాలేనని.. కర్ణాటకు వచ్చేంత సమయం తనకు లేదని చెప్పింది. తన ఇల్లు హైదరాబాద్‌లో ఉందని, కర్ణాటక ఎక్కడో కూడా తనకు తెలియదు అన్నట్టుగా మాట్లాడింది. కన్నడ భాష, సినీ ఇండస్ట్రీ పట్ల ఆమె అగౌరవంగా వ్యవహరిస్తోంది. ఆమెకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది" అని మండి ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.ఇదిలాఉంటే... రాష్ట్ర రాజధాని బెంగళూరు వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభ కార్యక్రమంలో నటీనటులు పాల్గొనకపోవడంపై ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా వాళ్లు ఒకే తాటిపైకి రావాలని, రాష్ట్రంలో జరిగే కీలక కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు.

ఒకవేళ వారు రాకపోతే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వల్ల ప్రయోజనం ఏంటి? అని మండిపడ్డారు. చలనచిత్ర పరిశ్రమకు కూడా ప్రభుత్వ మద్దతు అవసరమనే విషయం వారు మరిచిపోకూడదని పేర్కొన్నారు. ఇకనైనా నటీనటుల తీరు మారకపోతే వారిని ఏ విధంగా సరి చేయాలో కూడా తనకు బాగా తెలుసని హెచ్చరించారు.

EDIT0R ; KOLLURU KUMAR KURUMA H NO 1-54/10/1 MADINAGUDA MIYAPUR HYDERABAD PIN CODE 500049 CELL; 9866222088,9966222088
GMAIL; kumaryadav5861@gmail.com.RANGAREDDY DIST ,CONTACT BY SREENIVAS KURUMA CELL; 9666023180 ,8096660656 ,
REGISTRATATION APPLICATION T/TG/2024/1014/7842/1204